# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 32 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 15 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్



### ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి

### పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని

### 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి

### సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు

**న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం):**

న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్.. మిగతా 2లో



# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

### గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం

### తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి

### జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

**హైదరాబాద్, మే 14 (ప్రభాత ఉదయం):**

గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు-చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు ..మిగతా 2లో

# పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

### స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన



**న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం):**

పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు ..మిగతా 2లో

# నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు



### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 14 (ప్రభాత ఉదయం):**

తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# 20 వరకు గోవిందప్ప బాలాజీకి రిమాండ్

### విజయవాడ ఎసిబి కోర్టు ఆదేశాలు

### సిట్ విచారణకు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి



**అమరావతి, మే 14 (ప్రభాత ఉదయం):**

ఏపీ మద్యం కేసలో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 20వరకు రిమాండ్ విధించింది. దీంతో గోవిందప్పను అధికారులు విజయవాడ జైలుకు తరలించారు. ఈ కేసులో అతడిని మైసూరులో గుర్తించి అరెస్ట్ చేసి బుదశారం కోర్టులో ప్రవేశ పెట్టారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన రూ.వేల కోట్ల ముడుపుల సొత్తును డొల్ల కంపెనీలకు మళ్లించి 'అంతిమ లబ్ధిదారు'కు చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీని సిట్ అరెస్టు చేసింది. ఈ కేసులో 33వ నిందితుడి (ఏ33)గా ..మిగతా 2లో

# నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు



### 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు

### పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

### హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్

### సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం

**కాళేశ్వరం, మే 14 (ప్రభాత ఉదయం):**

జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 25 కోట్లు మంజూరు చేసింది. ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ..మిగతా 2లో

# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

### ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్

### గొప్ప మనసు చాటుకున్న భారత్..

### పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ

**న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం):**



భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్..పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది. ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును ..మిగతా 2లో

# చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

### యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి

### చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు

### పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన



**న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం):**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ..మిగతా 2లో

# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

మొదటి పేజీ తరువాయి...

అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు.ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తొంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్థమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్తమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు.ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు.ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తొంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకొలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాహ్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

మొదటి పేజీ తరువాయి...

వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

## మూడేళ్ల డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**చేనేత, జౌల శాఖ సహాయ సంచాలకులు పి .గోవిందయ్య**

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 14(ప్రభాత ఉదయం) కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు చేనేత , జౌల శాఖ సహాయ సంచాలకులు పి .గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ కు సంబంధించిన రాష్ట్ర విద్యార్థులకు 60% సీట్లు కేటాయించారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25 తేది వరకు tsht.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఐ డి ఓ సి లో నీ అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ కార్యాలయంను సంప్రదించాలని ఆయన కోరారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు ప్రవేశాలపై అవగాహన కల్పించేందుకు టీఎస్సీఓ హైదరాబాద్ నుండి ప్రత్యేకాధికారి రతన్ కుమార్ ఈ నెల 16వ తేదీన ఉదయం 10:30 గంటలకు, శ్రీ భగవాన్ జివ్యేశ్వర ఆలయం ప్రక్కన, వేదనగర్ కాలనీ, జోగులాంబ గద్వాలలో అవగాహన కార్యక్రమంలో పాల్గొననున్నారనీ ఆయన తెలిపారు. కావున జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలోని చేనేత సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్ మరియు పదవ తరగతి పాస్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈనెల 16వ తేదీన జరిగే ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ 10వ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుతో పాటు దరఖాస్తు ఫారాన్ని నింపి ఈ అవగాహన సదస్సులో సమర్పించవచ్చని ఆయన తెలిపారు.

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

మొదటి పేజీ తరువాయి...



పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది.ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు.
కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన పక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది.

## చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

మొదటి పేజీ తరువాయి...

ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు.చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది.పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది.ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉగ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు.పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు.ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడింది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

## 20 వరకు గోవిందప్ప బాలాజీకి రిమాండ్

మొదటి పేజీ తరువాయి...

ఉన్న ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలన్నీ చూస్తుంటారు. నెల రోజులుగా పరారీలో ఉన్న గోవిందప్ప బాలాజీ కోసం మూడు రాష్ట్రాల్లో గాలించిన సిట్ బృందాలు.. కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లోని చామరాజనగర జిల్లా బీఆర్‌హిల్స్ అటవీ ప్రాంతంలో ఉన్నారని గుర్తించి అక్కడే మాటు- వేశాయి. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఎరకనగడ్డె కాలనీలోని ఓ వెల్‌నెస్ సెంటర్ బయట ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. ఇదిలావుంటే మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. వీరిద్దరూ ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు విచారించారు. వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది.

## పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి...

కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్య్రం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారు.



అభినందనలు తెలుపుతున్న రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బందయ్య



కుటుంబ సభ్యుల తో దేశాల భూపాల్

## ఈ నెల 16న ప్రొఫెసర్ జయశంకర్ వర్శిటీలో

# బోధనేతర సిబ్బంది గుర్తింపు సంఘం కోసం ఎన్నికలు



వ్యవసాయ విశ్వవిద్యాలయం



శీనివాస్ యాదవ్



పి. మహేష్

బుద్వేల్ , మే14(ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం కోసం నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. తమకే ఓటు వేయాలని పోటీలో ఉన్న ఎం.శ్రీనివాస్ యాదవ్, పి. మహేశ్ ప్యానెల్ ల సభ్యులు ఉద్యోగులను కలసి విజ్ఞప్తి చేశారు. బుధవారం పోటీ పడుతున్న రెండు ప్యానెల్ల సభ్యులు రాజేంద్రనగర్ క్యాంపస్లో పోటా పోటీగా ప్రచారాలు నిర్వహించారు. ఈ నెల 16న రాజేంద్రనగర్ క్యాంపస్లోని నాలుగు కేంద్రాలతో పాటు తెలు గాణ వ్యాప్తంగా ఉన్న మరో ఎనిమిది ప్రాంతాలలో పోలింగ్ జరుగనుంది. మొత్తం 695 మంది ఉద్యోగులు ఓటింగ్ లో పాల్గొననున్నారు. ఓట్ల లెక్కింపు ను ఈ నెల 17న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్నారు.

**పోటీలో రెండు ప్యానెల్ లు :**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలలో రెండు ప్యానెల్లు తలపడుతున్నాయి. వారిలో గతంలో వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొనసాగిన ఎం.శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ ఒకటైతే, మరొకటి గతంలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షునిగా పనిచేసిన పి.మహేశ్ ప్యానెల్ లు ఉన్నాయి.

**శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ లో....**

అధ్యక్షుడుగా పోటీ చేస్తున్న ఎం.శ్రీనివాస్ యాదవ్ (పుస్తకం గుర్తు) అసోసియేట్ ప్రెసిడెం ట్గా ఎం.రాజు( లాంతరు), ఉపాధ్యక్షుడుగా ఎం.దశరథ్ (కుర్చీ), ప్రధాన కార్యదర్శిగా ఎస్.జయరామ్ (ట్రాక్టరు), సంయుక్త కార్యదర్శిగా జి. పరమేశ్ (కుట్టు మిషన్), కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్.రవీందర్ రెడ్డి (గడియారం), సాంస్కృతిక, క్రీడల కార్యదర్శిగా ఎం. సంజీవరెడ్డి (తాళం), సాంకేతిక విభాగం కార్యదర్శి గా జి. సులోచన (విమానం), కోశాధికారిగా ఎస్.కె నజీర్ (హెల్మెట్) లకు గుర్తులు కేటాయించారు.

**పి.మహేశ్ ప్యానెల్ లో...**

అధ్యక్షుడుగా పి.మహేశ్ (స్పూన్) అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎస్ శ్రీనివాస్(మైకు), ఉ పాధ్యక్షునిగా ఎం.క్రిష్ణ(రేడియో), ప్రధాన కార్యదర్శిగా ఎస్.అమృత్ రెడ్డి (సెల్ ఫోన్), సంయుక్త కార్యదర్శి గా సీహెచ్ శ్రీదర్(పడవ), కార్యనిర్వాహక కార్యదర్శిగా సోమ కవిత(గొడుగు), క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా మహ్మద్ జహంగీర్( అగ్గి పెట్టె), సాంకేతిక విభాగం కార్యదర్శిగా జే. ప్రియాంక( స్కూటర్), కోశాధికారిగా బి. స్వప్నారెడ్డి (గాలిపటం) గర్తులను కేటాయించారు

**12 కేంద్రాలలో పోలింగ్ : డాక్టర్ శ్రీధర్, ఎన్నికల అధికారి :**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలు ఈ నెల 16న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 కేంద్రాలలో జరుగనున్నాయి.

వాటిలో నాలుగు కేంద్రాలు రాజేంద్రనగర్ లో ఉండగా, మిగతా ఎనిమిది కేంద్రాలు జిల్లాల్లో ఉన్నాయి. మొత్తం 695 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 17న ఓట్ల లెక్కింపు, అధికారిక ప్రకటన ఇవ్వడం జరుగుతుంది.

## కుటుంబ కలహాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చి.. ఆ తర్వాత స్టేషన్ బయట కుప్పకూలి మరణించిన ఓ వ్యక్తి

బుద్వేల్, మే 14(ప్రభాత ఉదయం) : కుటుంబ కలహాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్ బయట కుప్పకూలిపోయాడు. అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆయన మరణిం చాడని డాక్టర్లు ధృవీకరించారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఈ విదం గా ఉన్నాయి... మైసూర్ కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ (35) ఆటో డ్రైవర్ గా పనిచేస్తాడు. అతనికి పెళ్లి అయి విడాకులు కావడంతో 10 సంవత్సరాల క్రితం దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతానికి చెందిన నిషాద్ బేగం ను రెండవ వివాహం చేసుకున్నాడు. వారికి ముగ్గురు సంతానం ఉన్నారు. ఈ మద్య కాలంలో ఇర్ఫాన్ పెళ్లయి, భర్త ఉండి ముగ్గురు పిల్లలు ఉన్న మరో మహిళతో సంబం దాలు పెట్టుకున్నాడు. ఆ విషయంలో వారి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం నిషాద్ బేగం కుటుంబ సభ్యులు పెద్దల సమక్షంలో ఇర్ఫాన్ పెళ్లయి ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ మరో మహిళతో అక్రమ సంబందం పెట్టుకున్నాడని మాట్లాడటానికి కూర్చున్నారు. అ సమస్య ఎంతకు తెగకపోవడంతో రాత్రి 9 గంటల సమయంలో ఇరు కుటుంబాల సభ్యులు పోలీస్ స్టేషన్లో మాట్లాడుదామని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో మాట్లాడుదామని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు . పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్ లు ఉండి భార్యభర్తల గొడవ కదా మాట్లాడి మంచిగా ఉండాలని చెప్పి పంపించివేశారు. పోలీస్ స్టేషన్ బయటకు వచ్చిన తర్వాత ఇర్ఫాన్ వాంతులు చేసుకున్నాడు. కళ్లు తిరుగుతున్నాయని చెప్పి క్రింద కూర్చుండి పోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా వారు ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లగా అప్పటికే ఇర్ఫాన్ మరణించాడని డాక్టర్లు ధృవీకరించారు. నిషాద్ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పోలీస్ స్టేషన్ బయట కుప్ప కూలి ఆసుపత్రికి వెళ్లేలోగా మరణించిన మహ్మద్ ఇర్ఫాన్

**పోలీసులు కొట్టడం వల్లే మా అన్న మరణించాడు : ఇర్ఫాన్ సోదరుడు మహ్మద్ సాదిక్**

మంగళవారం మద్యాహ్నం నుంచి మా అన్న, వదినలు గొడవ పడుతున్నారు. స్థానికంగా మాట్లాడినా ఫలితం లేకుండ పోవడంతో రాత్రి 9 గంటలకు పోలీస్ స్టేషన్ కు వెళ్లాము. స్టేషన్ లో మా అన్నను పోలీసులు కొట్టారు. మాకు బయటకు మా అన్న రోదించిన అరువులు వినిపిం చాయి. ఆ తర్వాత మా అన్న పోలీస్ స్టేషన్ బయటకు రాగానే వాంతులు చేసుకున్నాడు. చాతిలో నొప్పి వస్తుందని చెప్పాడు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా మరణించాడని తెలిపాడు. మా అన్న మరణానికి పోలీసులే కారణమని తెలిపారు.

**గుండెపోటు కారణంగా మహ్మద్ ఇర్ఫాన్ మరణించాడని పోస్టుమార్టం ప్రాధమిక నివేధిక లో తేలింది : ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో**

భార్యభర్తలు గొడవ పడి ఇరు కుటుంబాల వారు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. పోలీస్ స్టేషన్ లో వారికి సర్ది చెప్పి పంపించారు. అతనికి గుండె నొప్పి వల్లే మరణించినట్లు పోస్టుమారం ప్రాధమిక నివేధిక లో తేలింది. ప్రస్తుత పరిస్థితుల్లలో దొంగతనం కేసులలోనే ఎవరికి కొట్టడం లేదు. వారంతల వారే పోలీస్ స్టేషన్ కు రాగా మాట్లాడి పంపించడం జరిగింది. ఇర్ఫాన్ తమ్ముడు చేసిన ఆరోపణలు సరికాదు.



ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న ఎం శ్రీనివాస్ యాదవ్. చిత్రంలో ఆయన ప్యానెల్ సభ్యులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం ఎన్నికలలో ఎం.శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ ను గెలిపించాలి

బుద్వేల్, మే 14(ప్రభాత ఉదయం) : వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 30 సంవత్సరాలుగా ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న తనను, తన ప్యానెల్ సభ్యులను గెలిపించాలని ఎం. శ్రీనివాస్ యాదవ్ కోరారు. బుధవారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బోధనేధర సిబ్బంది సంఘం సమావేశంలో ఆయన తన ప్యానెల్ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఈ నెల 16న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సం ఘం కోసం ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 695 మంది ఉద్యోగులు 12 కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ లో ఓటు వేయనున్నారని తెలిపారు. వారందరు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేసే వారికే ఓటు వేయాలన్నారు. శ్రీనివాస్ యాదవ్ అంటే ఒక నమ్మకం అని అందుకే 30 సం వత్సరాలుగా తాను వర్శిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఎక్కువ సార్లు అధ్యక్షునిగా పనిచేశానన్నారు. ఉద్యోగులు కష్టాలలో ఉంటే వారిని అదుకోవడానికి ఎల్లప్పుడు ముందుం టానన్నారు. విశ్వవిద్యాలయంలో ఉద్యోగులకు హెల్త్ సెంటర్లో వైద్యం అందేలా చూసానని గుర్తు చేశారు ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయించానన్నారు. గతంలో వైస్ చాన్సలర్లుగా పనిచేసిన వారు ఉద్యోగులను ఇబ్బందికి గురి చేస్తే పోరాడటం జరిగిందన్నారు. ఉద్యోగుల కష్ట సమయాలలో అందుబాటులో ఉండేవారినే గెలిపించాలన్నారు.

**వ్యాపారాలు చేసుకునే వారికి ఓటు వేయవద్దు**

ప్లాట్ల బిజెనెస్ లు, చిట్టీల బిజెనెస్ లు చేస్తు ఉద్యోగులను పట్టించుకోని వారి మాయమాటలు నమ్మవద్దని తెలిపారు. వారికి ఓటు వేసే మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న ఎం.రాజు, ఉపాధ్యక్షుడుగా పోటీ చేస్తున్న ఎం.దశరథ్, ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న ఎస్.జయరామ్, సంయుక్త కార్యదర్శిగా పోటీ చేస్తున్న జి.పరమేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్.రవీందర్ రెడ్డి, సాంస్కృతిక, క్రీడల కార్యదర్శిగా పనిచేస్తున్న ఎం. శ్రీనివాసరెడ్డి , సాంకేతిక విభాగం కార్యదర్శి గా పనిచేస్తున్న జి.సులోచన, కోశాధికారిగా పనిచేస్తున్న ఎస్.కె నజీర్ లు ప్రసంగించారు. సమావేశంలో వర్సిటీ బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## హనుమకొండలో సుందరీమణులకు ఘన స్వాగతం

**వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించిన సుందరీమణులు**

**బతుకమ్మ ఆడిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు**

**రామప్పలో సాంప్రదాయ దుస్తుల్లో సుందరీమణులు**

**భారీ బందోబస్తు మధ్య సుందరీమణుల పర్యటన**

వరంగల్ మే 14, (ప్రభాత ఉదయం బ్యూరో) ప్రపంచ దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీలో పాల్గొంటున్న సుందరీమణులు బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆనమకొండ హరిత కాకతీయ హోటల్కు ముందుగా చేరుకున్నారు. అనంతరం వారికి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమకొండ ,వరంగల్ కలెక్టర్లు ప్రావీణ్య ,సత్య శారదా దేవి సుందరీమణులను కలిశారు .అలాగే హనుమకొండ లోని చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించడంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను సంబంధిత శాఖల అధికారులు వారికి వివరించారు. వరంగల్లోని కాకతీయుల కాలంలో నిర్మించిన కోటను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సుందరిమణులు సందడి చేశారు. ముందుగా హైదరాబాదు నుండి రెండు తెలంగాణ టూరిజం బస్సుల్లో హరిత కాకతీయ హోటల్కు చేరుకున్నారు. అందులో ఒక బస్సు ద్వారా కొంతమంది సుందరిమణులు ములుగులోని రామప్ప దేవాలయా నికి వెళ్లారు. అక్కడ సాంప్రదాయ దుస్తుల్లో ప్రపంచ సుందరీమణులు కనిపించారు. ఆలయంలోకి చేరుకున్న సుందరీమణులు గర్భాలయంలోకి పూజలు చేసేందుకు వెళ్లారు. ఆలయ సిబ్బంది వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. కాకతీయుల కట్టడాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు .భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు తో అనుభూతిని కలిగించాయని పేర్కొన్నారు. సుందరీమణుల పర్యటన సజావుగా సాగటానికి వరంగల్ పోలీస్ కమిషనర్, ములుగు కలెక్టర్ పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న పి మహేష్

## వ్యవసాయ వర్శిటీ నాన్ టీచింగ్ ఎన్నికలలో మహేశ్ ప్యానెల్ ను గెలిపించాలి

బుద్వేల్, మే 14(ప్రభాత ఉదయం): వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం కోసం పోటీ పడుతున్న తన ప్యానెల్ ను గెలిపించాలని అధ్యక్షునిగా పోటీ చేస్తున్న పి.మహేశ్ కోరారు. బుధవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాం టీన్ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 20 సంవత్సరాలుగా అసోసియేషన్ కు ఉపాధ్యక్షునిగా పనిచేస్తున్నానన్నారు. ఉద్యోగులు చాలా కాలంగా హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, తమ ప్యానెల్ ను గెలిపిస్తే ప్రతి ఉద్యోగికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ప్రభుత్వం నుంచి ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లు, ట్రాన్స్ ఫర్ ల విషయంలో సీనియారిటీ ప్రకారం అవకాశాలు కల్పించేలా చూస్తానన్నారు. ఉద్యోగులు అనేక సమస్యలతో ఉన్నారని. వారి సమస్యలన్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికలు మంచికి చెడుకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. ప్రతి ఉద్యోగి మహేశ్ ప్యానెల్ లో పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న ఎస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా పోటీ చేస్తున్న ఎంక్రిష్ట, సంయుక్త కార్యదర్శి గా సీహెచ్ శ్రీధర్ లు పాల్గొన్నారు.



## గూడెం సంతోష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు

బండ్ల గూడ,మే14(ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ ప్రాంతానికి చెందిన గూడెం సంతోష్ జన్మదిన వేడుకలను బుధవారం రాత్రి హైదర్షాకోర్టులోని సి వై ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు సంతోష్ ను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు సుఖశాంతులతో ఉండాలని పెద్దలు ఆశీర్వదించారు.

## బుద్వేల్‌లో ఆధ్యాత్మిక చింతన ఎక్కువే: పి.కార్తీక్ రెడ్డి

బుద్వేల్, మే14(ప్రభాత ఉదయం) : బుద్వేల్ లో ఆధ్యాత్మిక చింతన ఎక్కువ అని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ భాగవతీగూడ లో బుధవారం శ్రీ భవానీ శివసాయి ఆంజనేయ స్వామీ మందిరం రెండవ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పి.కార్తీకిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. భక్తి మార్గం మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. భాగవతిగూడ లో దేవిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో చక్కగా పూజా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, రమేశ్, తానేషా గౌడ్, అఖిలేశ్, రాజేశ్ లు పాల్గొన్నారు.





పూజలలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి, నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, దేవిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లు

# సమాచార హక్కు చట్టం కమిషనర్‌లుగా నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం



రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది దేశాల భూపాల్ ను అభినందిస్తున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి



సమాచార హక్కు చట్టం కమిషనర్‌లుగా నియమితులైన వారితో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి

హైదరాబాద్ , మే 14(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర సమాచార (హక్కు) కమిషన్ కు కొత్తగా నియమితులైన కమిషనర్ల పదవీ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కమిషనర్ జి. చంద్రశేఖర్ రెడ్డి నూతన కమిషనర్లుగా నియమితులైన వారితో సచివాలయం లో బుధవారం ప్రమాణం చేయించారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ టీ ఐ నూతన కమిషనర్లుగా నియమితులైన పీవీ శ్రీనివాస రావు, మొహిసినా పర్వీన్ , దేశాల భూపాల్ , బోరెడ్డి అయోధ్యా రెడ్డి లతో వరుసగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన కమిషనర్లకు అభినందనలు తెలియజేశారు. సమాచార హక్కు చట్టం అమలు లో కొత్త గా నియమితులైన కమీషనర్లు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమం లో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఎల్లారెడ్డి , శోభారాణి దంపతుల చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

కొత్తకోట, మే 14(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి శోభారాణి దంపతులకు చిత్రపటానికి మండల నాయకులు, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఇటీవల ఎల్లారెడ్డి మున్సిపల్ మేనేజర్ గా ఇటీవల రిటైర్డ్ అయిన జి ఎల్లారెడ్డి , ఆయన సతీమణి శోభారాణి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం ఎల్లారెడ్డి శోభారా ణిదశ దిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూలమాల్ల భీమ్ రెడ్డి వనపర్తిలో వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## టిపిసిసి విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాసాని కరుణాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దాసరి రాజశేఖర్

### ఆర్డర్ కాపీలు అందజేసిన మంత్రి కొండ సురేఖ

వరంగల్ మే 14, ( ప్రభాత ఉదయం బ్యూరో): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరంగల్ నగరం12 వ, డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు బాసాని కరుణాకర్ ను, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా 13 వ డివిజన్ వీవర్స్ కాలనీకి చెందిన దాసరి రాజశేఖర్ ను మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ బుధవారం నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఆర్డర్ కాపీలు అందజేశారు. మాపై నమ్మకం తో ఈ పదవిని ఇచ్చిన గూడూరు శ్రీనివాస్ , ఈ పదవి రావడానికి సహకరించిన చిప్ప వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలిపారు. మీ నమ్మకాన్నీ వమ్ము కానీయకుండా చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సక్రమంగా అందేలా చూస్తూ వారి కి అండదండలు అదిస్తామని హామీనిచ్చారు.



### సోమనపల్లి గ్రామానికి

# త్రాగునీటి సౌకర్యం

### సోదరి రాజబాపు చెన్నూరు మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

చెన్నూర్, మే 14. (ప్రభాత ఉదయం) : చెన్నూరు మండలం, సోమనపల్లి గ్రామంలోని ఎస్సీ నేతకాని కాలనీ లో త్రాగునీటి కొరతపై గ్రామ ప్రజలు, చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోదరి రాజబాపు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి, గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి, బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి త్రాగునిటీ సమస్య ఉండకూడదని, ఆలోచించి ప్రతి గ్రామంలో బోరు వేయించాలని గట్టి సంకల్పంతో ముందుకు వెళ్తున్న, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞత తెలియజేశారు. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ నేతకానీ కాలనీ వాసులు, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాలుగోన్నారు.



## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 14(ప్రభాత ఉదయం) జిల్లాలోని మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు.బుధవారం ఐడిఓసీ కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులను ఆహ్వానిస్తూ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో 2025-2026 విద్యాసంవత్సరానికి 5, 6, 7, 8 తరగతులు,ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి TGMREIS అధికార వెబ్సైట్ tgmreistelangana.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రవేశాల వివరాలు,దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 7207998985 లేదా 7331170829 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు నిషా పార్విన్ (989 %- వీుజ%),ముస్కాన్ బేగం (994 %- దీఖుజ% రాష్ట్ర 4వ ర్యాంకు), జనీరా తబస్సుం, అల్ఫియా, చాంద్ బీలు ఉత్తమ ఫలితాలు సాధించడాన్ని జిల్లా కలెక్టర్ అభినందించి, ఈ విజయాలు మైనారిటీ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ పార్వతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సరస్వతీ పుష్కరాలు

### వివిధ రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులు

### త్రివేణి సంఘంలో స్నానం చేస్తే పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం

### పుష్కరాలకు ప్రత్యేక బస్సులు కేటాయించిన ఆర్టీసీ

వరంగల్ మే 14 ,(ప్రభాత ఉదయం బ్యూరో)బీఉమ్మడి వరంగల్ జిల్లా జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వరం లోని సరస్వతీ నది పుష్కరాలు ఈనెల 15 గురువారం నుంచి 26వ తేదీ వరకు నిర్వహించబడతాయని కాళేశ్వరం ఆలయ అధికారులు తెలిపారు. 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరా లకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, సతీష్ గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. త్రివేణి సంగం వద్ద సరస్వతీ నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని, భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం అని భక్తులు భావిస్తున్నారు. పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కేటాయించినట్లు తెలుస్తుంది తెలంగాణ రాష్ట్రం వివిధ రాష్ట్రాల నుండి ఆర్టిసి బస్సులను ఏర్పాటు చేస్తున్నారు భక్తులు స్నానా ఆచరించి పుణ్యఫలాన్ని లభిస్తుందని విశ్వాసం. 12 రోజులు ప్రతిరోజు పీఠాధిపతులతో నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఇటీవల తెలిపారు



తెలంగాణలోని త్రివేణి సంగమం పుష్కరాలు మరో కుంభమేళాగా ప్రసిద్ధి చెందాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గత నెల రోజులుగా 25 కోట్ల రూపాయలతో నదీ పరివాహ ప్రాంతంలో భక్తులకు సౌకర్యార్థం అనేక ఏర్పాటు చేసింది.



## శ్రీ పోతరాజు సహిత పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ మే 14, (ప్రభాత ఉదయం బ్యూరో): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పోతరాజు సహిత పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజు ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.అమ్మవారి విగ్రహ దాతలు గంపల నీలమ్మ - బాలయ్య , ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణ -విక్టర్, జలగం అనిత - రంజిత్ రావు, మండల అధ్యక్షులు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వు శివరామకృష్ణ, ముదిరాజ్ కులస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలుపై హరీష్ రావు

# అబద్ధాలు మానుకోవాలి

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ మే 14, ( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం గతంలో కన్నా ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు వెన్ను దన్నుగా నిలుస్తుంటే మాజీ మంత్రి హరీష్ రావు మాత్రం అబద్ధాల ప్రచారం చేస్తున్నారని వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఒక్క ప్రకటనలో తెలిపారు.అబద్ధాలను ప్రచారం చేస్తూ ఇవే నిజాలుగా ప్రజలను భ్రమింపజేసే ప్రయత్నాలు హరీష్ రావు మానుకోవాలని సూచించారు. యాసింగ్ సీజన్లో ఇప్పటికే 65 శాతం మేరా ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందనీ,గడిచిన రెండేళ్ల యాసింగ్ తో పోలిస్తే 100 శాతం అధికంగా కొనుగోళ్లు ఎలాంటి ఆటంకం కలగకుండా జరుగుతున్నాయి .పదేళ్లు అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు పట్టించుకోలేదనీ, ప్రతి పక్షంలోకి రాగానే రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నా రనీ ఆరోపించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోల్లు జోరుగా జరుగతున్నాయనీ,43 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది.2022 లో ఇదే సమయానికి బారాస ( టీఆర్ఎస్) ప్రభుత్వం 19 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసింది.దీనికి హరీష్ రావు సమాధానం చెప్పాలని, మి కెసిఆర్ ప్రభుత్వం హయములో కొనుగోలు కేంద్రాలు లేక పంటలు కొనుగోలు చేయక అనేక మంది రైతులు కల్లాల్లోనే ప్రాణాలు కోల్పోయారనీ అన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డు రకం ధాన్యానికి 2300/- లకు సన్నరకం ధాన్యాన్ని 2320/- కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బొనస్సు కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంద నీ రైతులు ఎవ్వరు కూడా ధాళరులకు అమ్ముకుంటాల్లేరు మి బారాస ప్రభుత్వం లో దళారుల దందా విచ్చల విడిగా నడిచింది.రైతులు రొడ్లెక్కి ఎక్కి ధర్నాలు చేసిన విషయం హరీష్ రావు మర్చిపోయారా అని విమర్శించారు. రాష్ట్రములో ఉన్న 90 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు ,చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పై మూడు వేల కోట్ల రూపాయల భారం పడుతుంది. అయినా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలోనే 43 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయల తో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. గత పది సంవత్సరాలు రైతులకు ఒక్క లక్ష రూపాయలు రుణమాఫీ చెయ్యన్ని చరిత్ర మీది , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పక్క దున్నుకునే( సాగు) సన్నా,చిన్న కారు రైతులకు మాత్రమే రైతు భరోసా ఇచ్చాం.కానీ మి కెసిఆర్ ప్రభుత్వం లో ,లాగా గుట్టలకు,బొల్లకు,కంచేలకు,వెంచర్లకు,తోటలకు,రియాల్టర్లకు రైతు భరోసా ఇవ్వటం లేదు.ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.మీరు(బారాస) పగటి వేషం వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు,ఇవ్వల మీకు(బారాస) రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదనీ విమర్శించారు.



### సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు

## ఐడీ కార్డ్స్, ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ మే 14, ( ప్రభాత ఉదయం బ్యూరో): హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం లో వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్ %ఆ% వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పుట్ట తిరుపతి ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని మండలాల కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్, ప్రమాదభీమా 3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పత్రాన్నీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని అలాగే ప్రతిపక్షాలు చేసే కుట్రలను, అబద్దాలను తిప్పికొడుతూ ప్రజలకు పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోఆర్డినేటర్లకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ పలు సూచనలు సలహాలు చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608